మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పనులు నాణ్యతగా చేపట్టాలి

మహిళా సంఘం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి ; ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 21,ప్రభాతవార్త : నగరంలోని ఎంప్లాయీస్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మహిళాసంఘం భవనాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. నిర్మాణపు పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం భవన నిర్మాణ నాణ్యత,ఉపయోగిస్తున్న సామగ్రి,పనుల వేగం తదితర అంశాలపై కాంట్రాక్టర్‌ను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాకాంట్రాక్టర్ ఆంజనేయులతో మాట్లాడిన ఎమ్మెల్యే మహిళలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవన నిర్మాణం ఆలస్యం కాకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి మహిళా సంఘాల సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టంగా ఆదేశించారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు,సామాజిక కార్యక్రమాలకు ఈభవనం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల సాధికారతకు ఇటువంటి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని, మహిళా సంఘం భవనం వారి అభివృద్ధికి కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

నిరసన కార్యక్రమం చేపడుతున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేల

మోడీ,అమిత్ షా నియంతృత్వ పాలనను తరిమికొట్టాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్ షాలు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై కుట్రపూరితంగా కేసులు నమోదు చేయించడం, బెదిరింపులకు పాల్పడడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టే వరకు పోరాడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎఐసిసి పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి పూర్వం ప్రజలను చైతన్యం చేసేందుకు ఏర్పాటు చేసిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అడ్డం పెట్టుకొని కేంద్రంలోని ప్రభుత్వం ఏఐసిసి నాయకులైన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అక్రమంగా కేసు నమోదు చేశారని కోర్టు సంబంధం లేదని తీర్పు ఇచ్చిన మనీ లాండరింగ్ కేసులు నమోదు చేయడం వారి అహంకార పాలనకు నిదర్శనమని విరుచుకుపడ్డారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ లకు ప్రధాని అవకాశం వచ్చిన ఒక విద్యావేత్తను ప్రధాని చేసి త్యాగాలు చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రత్యేకించే వరకు రాష్ట్రంలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చైతన్యం చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ, ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినోద్‌తో పాటు వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్లు మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పాలమూరుకు మంత్రుల రాక

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహబూబ్ నగర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా.జి.వివేక్ వెంకట స్వామి, రవాణా,బి. సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ ,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు,పశు సంవర్ధక,మత్స్య, డైరీ అభివృద్ధి,యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సోమవారం మహబూబ్ నగర్ జిల్లాకు రానున్నారు. హెలికాప్టర్ ద్వారా బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు బయలు దేరి మధ్యాహ్నం 1.50 నిమిషాలకు సమీకృత జిల్లా కార్యాలయాల హెలిపాడ్‌కు చేరుకుంటారు. జిల్లా కేంద్రంలో అప్పనపల్లి గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు మేకలు,గొర్రెలకు నత్తల నివారణ మందులు వేసే కార్యక్రమం ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకుపిల్లల మర్రి రోడ్డులోని ఎండీసీఏ క్రికెట్ గ్రౌండ్ లో జి. వెంకట స్వామి కాకా స్మారక ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ టి.20 లీగ్ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం 3 గంటలకు మహబూబ్ నగర్ నుండి బయలుదేరి తిరుగుపయనమవుతారు.

(జిల్లాల్లో శని, ఆది నమోదైన ఉష్ణోగ్రతలు)		
	శని	ఆది
నారాయణపేట	8.3	9.5
నాగర్‌కర్నూల్	8.5	10.8
మహబూబ్నగర్	8.0	9.8
జోగులాంబ గద్వాల	9.7	11.3
వనపర్తి	10.4	11.0

- ఉమ్మడి జిల్లాలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- నాలుగు జిల్లాల్లో సింగిల్ డిజిట్
- కనిష్ట స్థాయికి టెంపరేచర్
- పొంగమంచుతో ఇబ్బందులు
- రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత

జడ్చర్లలోని విద్యానగర్‌లో చలిమంట కాచుకుంటున్న చిన్నారులు

గజ గజ..

పాలమూరు@ 8 డిగ్రీలు

మహబూబ్నగర్ బ్యూరో, డిసెంబర్ 21, ప్రభాతవార్త: చలి గాలులు జనాలను బెంబేలెత్తిస్తున్నాయి. పాలమూరును చలిచలి వణుకుతున్నది. గత వారం రోజులగా చలి తీవ్రత అమాంతం పెరగడంతో సాయంత్రం అయిందంటే చలిగాలులకు జనం అల్లాడుతున్నారు. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరడంతో ఆందోళన చెందుతున్నారు. వాతావరణం లో పెద్ద ఎత్తున మార్పులు చోటు చేసుకున్నాయి. మహబూబ్నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలో సిగింల్ డిజిట్‌కు టెంపరేచర్ పడిపోయింది. పాలమూరులో కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఏడాది ఇదే నెలలో ఇదే రోజున 14 డిగ్రీలు ఉండగా ఏ యేడాది సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మధ్యాహ్నం 4గంటల తర్వాతే చల్లగాలులు వీయడంతో చలితీవ్రత మొదలవుతుంది. ఉమ్మడి జిల్లాలో నారాయణపేట జిల్లాలో 8డిగ్రీలకు పడిపోయింది. ఒక్కసారిగా చలి తీవ్రత పెరగడంతో సాయంత్రం అయ్యిందంటే బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. తెల్లవారుజామున చలికితోడు మంచు కురుస్తుండటంతో ఆ సమయంలో పనులు చేసుకునే వారికి తిప్పలు తప్పడం లేదు. పాల వ్యాపారులు, కూరగాయల రైతులు, మునిసిపల్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. మార్నింగ్ వాకర్స్, అయ్యప్ప భక్తులు, కార్తీక పౌర్ణమి వేళ తెల్లవారుజామునే పూజలు చేసుకునే మహిళలు, బడికి పిల్లలను పంపించే తల్లులు, పేపర్‌బాయ్స్, ప్రయాణం చేసేవారు, డ్రైవర్‌లు చలికి తట్టుకోలేకపోతున్నారు. రానున్న వారం రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో జనాలు ఆందోళన చెందుతున్నారు. చలికి ప్రజలు స్వెటర్లు, మంకీ క్యాపలు ధరిస్తున్నా రు. నగరంలో ఫుట్‌పాత్‌లపై స్వెటర్ల విక్రయాలు జోరందుకున్నారు. దుకాణాలలో స్వెటర్లకు ఆర్డర్లు పె డుతున్నారు. చలికి చేతులు, కాళ్లు పొడిబారడం, పెదాలు పగులుతుండటంతో కోల్డ్ క్రీ మ్‌లు వినియోగిస్తున్నారు. కప్పుకునేందుకు ఉలన్ రగ్గులు వాడుతున్నారు. గత ఏడాది నవంబర్‌లో నెలలో 12నుంచి 15డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ ఏడాది సుమారు ఆరుడిగ్రీలు తక్కువగా నమోదైంది. ఈ ఏడాది టంపరేచర్ మరింత పడిపోయే అవకాశం ఉందని, చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

పొగమంచుతో ఇబ్బందులు..

ఒవైపు చలి తీవ్రత జనాలను బెంబేలెత్తిస్తుండగా, మరోవైపు పొగ మంచుతో మరింత ఇబ్బంది పడాల్సి వస్తున్నది. మరి ముఖ్యంగా వాహనదారులు పొగ మంచుతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం తొమ్మిది గంటలు అవుతున్న ప్రధాన రహదారులను పొగ మంచు కమ్మేసి ఉండడంతో ప్రయాణాలు కొనసాగించడం కష్టతరంగా మారింది. ఈ మేరకు మహబూబ్నగర్ ఎస్పీ జానకి వాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు. తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు.

సైబర్ బాధితులకు ఊరట

- రూ.16,96,579రికవరీ
- జాతీయ లోక్ అదాలత్ సామాన్యులకు ప్రయోజనం
- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకీ

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్21,ప్రభాతవార్తః మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సైబర్ నేరాల బాధితులకు గణనీయమైన ఉపశమనం లభించింది. జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన సైబర్ క్రైమ్ కేసుల్లో మొత్తం రూ.16,96,579 రికవరీకి సంబంధించి 77కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సైబర్ నేరాల బాధితులకు త్వరిత న్యాయం లభించడం ఎంతో ప్రయోజనకరమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ ఫ్రాడ్ జరిగిన వెంటనే, ముఖ్యంగా మొదటి గంటలోనే ఫిర్యాదు చేయడం అత్యంత కీలకం అని ప్రజలకు సూచించారు. అలా చేస్తే పోయిన మొత్తం డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అలాగే సైబర్ నేరాల విచారణలో సమర్థవంతంగా పని చేసి బాధితులకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్ నగర్ దీ4ది సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు న్యాయ సులభతను కల్పించడమే కాకుండా, సైబర్ నేరాలపై అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

కొలువుదీరనున్న కొత్తపాలకులు

ప్రమాణ స్వీకారాలు చేయనున్న సర్పంచులు పంతాలను, ఖర్చులను పక్కన పెట్టి.. 3

గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్న ఓటర్లు

కొత్త సర్పంచులు సోమవారం కొలువుదీరనున్నారు. ఓట్లు వేసిన ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించి వుంటారు..ఆ నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా, పంతాలకు, పట్టింపులకు పోకుండా, అయినా ఖర్చులను లెక్క చేయకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నేడు జిల్లా వ్యాప్తండా కొలువుదీరనున్న కొత్త సర్పంచులు, వార్డు మెంబర్లకు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలనా కోరుతున్నారు.

గద్వాల డిసెంబర్ 21, ప్రభాతవార్త

చివరి ఆయకట్టుకు సాగునీరు అందాలి

ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు పాదయాత్ర చేస్తాం

తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ఇటిక్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గం లోని ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా కింద ఉన్న చివరి ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందాలని ఈ ప్రాజెక్టు ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కూడా పాదయాత్ర చేస్తామని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మొదట బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అల్లంపూర్ చౌరస్తాలోని 100 పడకల ఆసుపత్రిని పరిశీలించారు. అదేవిధంగా కనుకుంట్ల గ్రామ సమీపంలో మొక్కజొన్న పండించిన రైతులు పండించిన మొక్కజొన్న కేంద్రాల వద్ద కు చేరుకొని పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక శాంతినగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజోలి మండలం తుమ్మిళ్ల వద్ద నిర్మించిన తుమ్మెళ్ళ ఎత్తిపోతల పథకాన్ని కల్వకుంట్ల కవిత పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆర్డీఎస్ ను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు పాదయాత్ర చేస్తామనీ తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడిచినా ఆర్డీఎస్ లో హక్కు మేరకు నీటిని వాడుకోలేకపోతున్నామన్నారు. అంతేకాక తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నిర్మించిన రైతులకు పెద్దగా ప్రయోజనం దక్కలేధన్నారు. రాజోలి బండ డైవర్షన్ స్కీం ఆర్డీఎస్ కు కేటాయించిన నీటిని మనం పూర్తి స్తాయిలో సాగునీరు అందడం లేదని అందుకే తెలంగాణ వచ్చాక

తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

- మిగతా4లో..

విద్యాభివృద్ధికి సీఎం పెద్దపీట

- మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్
- జడ్చర్ల మైనార్టీ బాలుర -1 పాఠశాలలో ముగిసిన జిల్లా స్థాయి పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేత

బహుమతులు అందజేస్తున్న ఒబేదుల్లా కొత్వాల్

జడ్చర్ల, డిసెంబర్ 21,ప్రభాతవార్తః తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జడ్చర్లలో మూడు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. ఖాజ బహుద్దీన్ విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యత గురించి చెప్పారు. ప్రతి ఆటలో పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని ప్రిన్సిపాల్ పారిజాత కోరారు. మైనారిటీ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్ విద్యార్థులకు జట్టుకృషి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పథకాలు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు అనేక సౌకర్యాలను అందించారని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను అందిస్తారని అన్నారు.అలాగే పీ ఈ టీ బృందం ఎంతగానో సహకరించారు. దీని తరువాత, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లా నుంచి 12టీంలు పాల్గొన్నాయి.

అండర్ 17లో..

100మీటర్ పరుగుపందెం పోటీల్లో జడ్చర్ల బాలుర -1మొదటి బహుమతి, రన్నరప్ మహబూబ్‌నగర్ బాలుర -2, 400మీటర్ల పరుగుపందెంలో జడ్చర్ల బాలుర-1కు చెందిన అఫ్సర్ మొదటి బహుమతి పొందగా రన్నరప్‌గా దేవరకద్ర బాలుర -1కు చెందిన రియాజ్ నిలిచారు. హైజంప్‌లో జడ్చర్ల బాయ్స్ -1 ఆరీఫ్, దేరకద్ర బాయ్స్ -1 హజీమ్ రన్నరప్‌గా నిలిచారు. ఖోఖోలో నారాయణపేట బాలుర పాఠశాల, రన్నరప్‌గా వనపర్తి జట్లు నిలిచాయి. హ్యాండ్ బాల్ నాగర్‌కర్నూల్, రన్నరప్‌గా వనపర్తి బాలుర పాఠశాలలు నిలిచాయి.కబడ్డీ -17లో జడ్చర్ల మొదటి బహుమతి, నాగర్‌కర్నూల్ రెండవ బహుమతిని గెలుచుకున్నారు. కబడ్డీ -14లో నాగర్ కర్నూల్ మొదటి బహుమతిని, దేవరకద్ర రెండవ బహుమతిని గెలుచుకుంది. వాలీబాల్ -19లో దేవరకద్ర బాలురు మొదటి బహుమతిని గెలుచుకోగా, నారాయణపేట్ రెండో బహుమతిని గెలుచుకున్నారు. కబడ్డీ -19లో మహబూబ్ నగర్ బాలుర మొదటి బహుమతి, దేవరకద్ర బాలుర పాఠశాల జట్టు రెండవ బహుమతిని గెలుచుకున్నారు. 100మీటర్ల పరుగుపందెంలో దేవరకద్ర బాలుర-1కు చెందిన సమీన్ విన్నర్‌గా, అచ్చంపేట బాలుర 1కు చెందిన ఎం రిషి రన్నర్‌గా నిలిచారు. 400మీటర్ల పరుగుపందంలో దేకరకద్ర బాలుర -1 కుచెందిన సమీన్, అచ్చంపేట బాలుర వన్‌కు ఎం రిషి నిలిచారు.

అండర్ -14లో..

నారాయణపేటకు చెందిన ఫర్హన్ విజేతగా నిలువగా నహీద్ రన్నరప్‌గా నిలిచారు. ఖోఖో మహబూబ్‌నగర్ బాలుర -1విజేతగా, నారాయణపేట బాలుర -1 రన్నరప్‌గా నిలిచారు. 400మీటర్ల నారాయణపేటకు చెందిన శివనాయక్ గెలుపొందగా, నాగర్‌కర్నూల్‌కు చెందిన రన్నరప్‌గా నిలిచారు. షాట్‌పుట్‌లో అచ్చంపేట యువరాజ్, రన్నరప్‌గా నాగర్‌కర్నూల్‌కు చెందిన నిరంజన్ నిలిచారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి ఇందిరా, రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ ఖాజ బహుద్దీన్, విజిలెన్స్ అధికారి జమీర్ ముహమ్మద్ ఖాన్,ముహమ్మద్ మసూద్, పాఠశాల ప్రిన్సిపాల్ పారిజాత జార్చర్ల ఎస్ఐ కె. మల్లేష్, అకడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ జహీర్, మహమ్మద్ సలీమ్, ప్రధానోపాధ్యాయులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పేదల హక్కులను కాపాడుదాం..

- గాంధేయ విలువలను రక్షిద్దాం
- జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్‌నగర్‌లో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన నిరసన
- పాల్గొన్న ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యేలు యెన్నం, జీఎంఆర్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 21, ప్రభాతవార్తః మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడటం అంటే దేశంలోని పేదల హక్కులను కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చైర్పర్సన్‌గా ఉన్న యూపీఏ ప్రభుత్వం దేశంలోని పేద, గ్రామీణ, శ్రమజీవి ప్రజలకు ఆత్మగౌరవంతో జీవించే హక్కు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో తీసుకువచ్చిన అత్యంత ప్రజాప్రయోజనకరమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఏఐసిసి పిలుపుమేరకు ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన భారీ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ , 2005లో పార్లమెంటులో చట్టరూపం దాల్చిన ఈ పథకం 2006 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చి, ఇప్పటివరకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 5 వేల కోట్ల పని దినాలను కల్పించిన ఏకైక పథకంగా చరిత్ర సృష్టించిందని తెలిపారు. సుమారు 14 కోట్ల మంది కూలీలు, పేదకుటుంబాలు ఈ పథకం కింద నమోదు చేసుకుని ఉపాధి పొందుతున్నారని, ఇప్పటివరకు గ్రామీణ భారతదేశానికి 11 లక్షల 75 వేల కోట్ల రూపాయలకు పైగా వేతనాలు నేరుగా కూలీల ఖాతాల్లో జమ అయ్యాయని వివరించారు. ఈ పథకం వల్ల దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు గణనీయంగా తగ్గాయని పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కలిగిందని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో జరిగిన అభివృద్ధి చెరువులు, కుంటలు, కాలువలు, రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి లక్షలాది శాశ్వత ఆస్తులు నిర్మించబడ్డాయని ఆయన తెలిపారు. ప్రత్యేకించి కరువు, మహమ్మారి, ఆర్థిక సంక్షోభ సమయాల్లో ఈ పథకం దేశంలోని పేదలకు రక్షణ కవచంలా నిలిచిందని ఆయన చెప్పారు. ఈ పథకం గ్రామీణ ప్రజలకు జీవనాధారంగా మారిందని ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు. ఇలాంటి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కు అర్హమైన, పేదల జీవన రేఖగా నిలిచిన పథకాన్ని"మారుస్తాం - మెరుగుపరుస్తాం" అనే నినాదాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వం, వాస్తవంగా మాత్రం నిధులు తగ్గించడం, పనిదినాలు తగ్గించడం, చెల్లింపుల్లో ఆలస్యం చేయడం ద్వారా క్రమంగా

-మిగతా4లో..

శ్రీవారి సేవలో అంజనేయస్వామి భజన భక్తులు

భూత్పూర్,డిసెంబర్ 21,ప్రభాతవార్త : కలియుగ దైవం శ్రీతిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవెంకటేశ్వరస్వామివారి సన్నిధిలో భూత్పూర్ అంజనేయస్వామి భజన బృందం సభ్యులు శని, ఆదివారం రెండ్రోజుల పాటు అఖండ భజన నిర్వహించారు. భజన బృందం సభ్యులు ప్రతీ మూడు నెలలకొకసారి నిర్వహించే శ్రీవారం అఖండ భజనలో పాల్గొనేందుకు టీటీడీ అవకాశం కల్పిస్తున్నారు. మూడు రోజుల పాటు భజన బృందం సభ్యులు అఖండ భజనలో పాల్గొని తమ భక్తిప్రపత్తులను చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు సత్తూర్ కృష్ణయ్యగౌడ్, చీపుర్ల సాయిలు, గొడుగు మూర్తి, శ్యాంసుందర్‌చారి, బజార్ పరుశురాం, హస్నాపూర్ కొండన్న, గొడుగు శివశంకర్, గడ్డం శ్రీనివాసు లు, వడ్ల బాలకృష్ణ, తిర్లపూర్ విజయ్‌కుమార్, అఖిల్‌కుమార్, వెంకటయ్య, గోప్లాపూర్ పట్నం రాములు, టైలర్ కృష్ణయ్య, గొల్ల శంకర్, మహేష్, శ్రీనివాసులు, చీపుర్ల శ్రీకాంత్, అనుప ప్రవీణ్, రామస్వామి, గొడుగు కృష్ణమూర్తి, బొంబాయి శ్రీను, మాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో అఖండ భజన నిర్వహిస్తున్న భూత్పూర్ అంజనేయస్వామి భజన బృందం సభ్యులు

గ్రామాలలో నేడే సర్పంచుల ప్రమాణస్వీకారం

ఇటిక్యాల డిసెంబర్ 21, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలో 255 గ్రామపంచాయతీలో కొత్తగా గెలిచిన సర్పంచ్ వాడు మెంబర్లు ఆయా గ్రామ పంచాయతీలలో సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేసేందుకు పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన సర్పంచు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లచే ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్. ఎం పి ఓ సునీల్ తెలిపారు. అయితే గ్రామపంచాయతీలలో సర్పంచుల పదవి కాలం 2019 ఫిబ్రవరి 2వ తేదీన ఎన్నికలు జరగగా వారి పదవి కాలం 2024 ఫిబ్రవరి 2వ తేదీన ముగిసింది. అప్పటినుండి పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రధాన సమస్యలను పరిష్కరిస్తూ వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి ఎన్నికలను పూర్తి చేసి ఫలితాలు ప్రకటించింది. గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లచే సోమవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రామపంచాయతీలలో సర్పంచుల పాలన కొలువుదీరనుంది. సోమవారం ప్రతి గ్రామపంచాయతీలలో నూతన పాలకవర్గం కొలువు దిర నుండట న్నతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుంది..

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలు అందజేయాలి

ఇటిక్యాల డిసెంబర్ 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్.వార్డు మెంబర్లకు పోటీ చేసి గెలిచిన ఓడిన అభ్యర్థులు ఎన్నికల్లో పెట్టిన ఖర్చుల వివరాలను త్వరగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు అందజేయాలని ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ తెలిపారు. గ్రామాల్లో పోటీ చేసి ఎన్నికల బరిలో నిలిచిన ప్రతి ఒక్క అభ్యర్థి ఎన్నికల నిబంధనల ప్రకారం ఖర్చుల వివరాలను వెల్లడించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో 3 ఏళ్ల పాటు మరోసారి పోటీ చేసేందుకు అనర్హులవుతారని అందుకు మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో ఇచ్చిన సర్పంచులు, వార్డు మెంబర్లు, బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్లు, అభ్యర్థులు కూడా ఎన్నికల ఖర్చుల వివరాలను అందజేయాలని ఎంపీడీవో సూచించారు.

ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దిన్

ప్రతాప్ గౌడ్ సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల డిసెంబర్ 21, ప్రభాతవార్త: అత్యంత ప్రియ మిత్రుడు, ఆయన జ్ఞాపకాలు చిరస్మనీయం అని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. 25 ఏళ్లుగా నా కష్టకాలాల్లో తోడుగా నిలబడ్డాడనీ, ప్రతాప్ గౌడ్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాననీ ఆయన అన్నారు. ప్రతాప్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ నా ఆత్మీయ మిత్రుడు ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు జీవితాంతం ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. నాకు అత్యంత ఆత్మీయ మిత్రులలో ప్రతాప్ గౌడ్ ఒకరనీ , నాకు సూచనలు సలహాలు చెపుతూ నాతో పాటు కష్ట సమయంలో నా వెంట నడిచిన వ్యక్తి అని, ప్రజలకు మేలు చేసే విధంగా కృషిచేసిన నాయకుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతాప్ గౌడ్ చేసిన సేవల పై మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అధ్వాన స్థితిలో జాతీయ రహదారిపై చోటు చేసుకున్న ప్రమాదాలు

ఉప్పునుంతల, డిసెంబరు 21 ప్రభాతవార్త : హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం నల్గొండ జిల్లా డిండి మంచి ఉప్పునుంతల మండలం లత్తిపూర్ స్టేజి మధ్యలో ఇటీవల కూర్చిన వర్షాలకు దెబ్బతిన్న జాతీయ రహదారి సక్రమంగా పూర్తి చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే అయ్యప్ప స్వాములు ఆదివారం ఉదయం డిండి నుంచి అలుగు ప్రాంతం సమీపం లో ముందు వెళ్తున్న వాహనాలు అకస్మాత్తుగా ఆపడంతో వెనకనుంచి వస్తున్న అయ్యప్ప స్వాము ల వాహనం ఢీకొనడంతో వారి వాహనం ముందుభాగం పూర్తిగా దెబ్బతింది. దెబ్బతిన్న జాతీయ రహదారి పనులు సక్రమంగా చేయకపోవడంతో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నా యని స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి దెబ్బతిన్న జాతీయ రహదారి రోడ్డు పనులను సత్వరమే బాగు చేయాలని పలువురు ఏర్పాటు చేస్తున్నాను.

హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి పై రోడ్డు ప్రమాదం

బిజెపి అభ్యర్థులకు సన్మానం

బిజెపి డిప్యూటీ సర్పంచుగా ముష్టి శీను

నవాబుపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : బిజెపి పార్టీ తరపున నవాబుపేట మండల వ్యాప్తంగా జరిగిన మొదటి విడత స్థానిక సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలలో బిజెపి బలపరిచిన డిప్యూటీ సర్పంచులకు, వార్డ్ మెంబర్ అభ్యర్థులకు నవాబ్‌పేట్ మండలంలో మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లుగా వివిధ గ్రామాలలో గెలవడం జరిగింది. బిజెపి బలపరిచిన అభ్యర్థి జంగమయ్యపల్లి డిప్యూటీ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. వారికి పార్టీ తరపున అభినందనలు తెలుపుతూ శాలువాలతో మండల పార్టీ అధ్యక్షులు లక్షి ్మ నారాయణ సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు యువకులు, కార్యకర్తల సమక్షంలో సన్మానించడం జరిగింది. ముష్టి శీను డిప్యూటీ సర్పంచ్ జంగమయ్యపల్లి, ముష్టి రాధిక జంగమయ్యపల్లి, ఆలయ శ్రీను జంగమయ్యపల్లి, యామిని శివాజీ నవాబ్‌పేట్, రమేష్, కేశవురావు పల్లి సుధాకర్, ఇప్పటూరు కురువ నరేందర్ రుద్రారం, ఎస్. శ్రీకాంత్ పోమాల్, కృష్ణ యాదవ్, డిప్యూటి సర్పంచ్ తిమ్మాయపల్లి సి.రమేష్, కామారం సి.రాజు, కామారం వార్డు మంత చిన్నయ్య , కూచూర్ నర్సింలు సిద్ధోటం మెంబర్‌గా గెలుపొందిన అభ్యర్థులను సన్మానించారు.

గెలిచిన బిజెపి అభ్యర్థులను సన్మానించిన దృశ్యం

సమాజ పరివర్తననే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

బిజినేపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజ పరివర్తనను తమ లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందని జిల్లా కార్యవాహ నాగయ్య అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పాలెం గ్రామంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పద సంచలన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగయ్య మాట్లాడుతూ హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశ అభివృద్ధికి దోహదపడటం, విద్యా, ఆరోగ్య, సామాజిక సంక్షేమ కార్యక్రమాలలో ఆర్ఎస్ఎస్ పాలుపంచుకుంటుందని అన్నారు. దేశ వ్యాప్తంగా విస్తరించి, యువత, మహిళలు, రైతులను శక్తివంతం చేయడం ద్వారా ప్రజలను భాగస్వాములను చేస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తోంది అని చెప్పారు. హిందూ ధర్మం హిందూ సంస్కృతిని పరిరక్షిస్తూ, దేశం ఉన్నతిని సాధించడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. 1925 నుంచి ఆర్ఎస్ఎస్ శాఖను వ్యక్తి నిర్మాణం హిందూ ధర్మ సంరక్షణ చేస్తూ పరిస్థితులకు అనుగుణంగా వివిధ రంగాల్లో వివిధ సంస్థలను నెలకొల్పి స్వాభిమానం గల కార్యకర్తలను తయారు చేస్తున్నారని అన్నారు. శతాబ్ది ఉత్సవంలో భాగంగా ప్రతీ గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సభ్యులను తయారు చేయాలన్నారు. సంఘ వికాసంతో పాటు దేశ అంతర్గత వ్యతిరేక శక్తులను అధిగమించి ప్రపంచ దేశాల్లోని హిందువులను సంఘటితం చేస్తు అతి పెద్ద స్వచ్ఛంద సంస్థగా నిలబడిందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం చేయడం, సమాజాన్ని బలోపేతం చేయడం ద్వారా దేశాన్ని అభివృద్ధి చేయాలని, సామాజిక సామరస్యం, నైతిక విలువలను ప్రోత్సహించాలని ఆర్ఎస్ఎస్ భావిస్తుంది అని, దేశం కోసం తమ అనుబంధ సంస్థల ద్వారా వివిధ సేవలు అందిస్తోంది అని చెప్పారు. భారతీయ సంస్కృతి, విలువలను కాపాడటం, జాతీయ సమైక్యతపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది అని చెప్పారు. మన దేశ స్వాతంత్ర పోరాటం జరుగుతున్న సమయంలోనే సంఘస్థాపన జరిగిందని స్వాతంత్రం వచ్చాక ప్రపంచంలో మళ్ళీ మన పవిత్ర మాతృభూమిని మళ్లీ విశ్వగురు స్థానంలో ప్రతిష్ఠించడానికి సన్నద్ధం కావాలన్నారు. సమాజ పరివర్తన కోసం సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వ ఆధారిత జీవనం, పౌరవిధుల ఆచరణ, కుటుంబ ప్రబోధన్ భాగస్వాములను చేయడానికి చురుకుగా పనిచేయాలన్నారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా స్వయం సేవకులు పదసంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో పతాంజలి యోగ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వస్పరి శివుడు, గ్రామ కార్యవాహ వాసవి రామకృష్ణ , జాకీర్ హుస్సేన్, మహేష్ ,ముఖ్య శిక్షక్ కొంకలి మధు, శ్రీ వెంకటేశ్వర రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న నాగయ్య జీ

నేడు కొలువుదీరనున్న పంచాయతీ పాలకవర్గాలు

ఉప్పునుంతల డిసెంబరు 21 ప్రభాతవార్త : గ్రామీణ పాలనకు కీలకమైన గ్రామపంచాయతీలు నేడు పూర్తిస్థాయిలో పని ప్రారంభించనున్నాయి. దాదాపు రెండు సంవత్సరాల విరామం అనంతరం గ్రామాలలో పంచాయతీ పాలకవర్గాలు సోమవారం నుంచి కొలువుదీరనున్నాయి. గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగడంతో గ్రామీణ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గ్రామాలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, పారిశుధ్యం, తాగునీటి కొరత, రోడ్లు, వీధిదీపాల నిర్వహణ వంటి అనేక సమస్యలకు సరైన పరిష్కారం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల ద్వారా సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ఎన్నికవడంతో గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాలనకు మార్గం సుగమమైంది. ఎన్నికల అనంతరం అన్ని విధాలా ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు నేడు సోమవారం పంచాయతీ పాలకవర్గాలు అధికారికంగా బాధ్యతలు స్వీకరించేలా చర్యలు చేపట్టారు. పూర్తిస్థాయి పాలకవర్గాలు ఏర్పడటంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన ప్రజాప్రతినిధులు బాధ్యతలు చేపట్టడం వల్ల అభివృద్ధి పనులు వేగవంతమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.

ఉప్పునుంతలలో సర్పంచుల ప్రమాణ స్వీకారం కోసం ముస్తాబైన గ్రామపంచాయతీ కార్యాలయం

భూ భారతి సదస్సుల దరఖాస్తుల పరిష్కారానికి కృషి

ఉప్పునుంతల, డిసెంబరు 21 ప్రభాతవార్త : రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన రైతు రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మండల తహసీల్దార్ అద్దంకి సునీత పేర్కొన్నారు. తమ పరిధిలోకి వచ్చే అనేక దరఖాస్తులను పరిష్కరించామని, తమ పరిధికి మించిన అంశాలకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు ఆమె వెల్లడించారు. గతంలో అమల్లో ఉన్న ధరణి పోర్టల్‌తో పోలిస్తే ప్రస్తుతం అమలులోకి వచ్చిన భూభారతి వ్యవస్థ మరింత సౌకర్యవంతంగా ఉండటంతో పాటు, ఫైళ్ల కదలిక వేగవంతమైందని ఆమె వివరించారు. దీని వల్ల రైతులు, సాధారణ ప్రజలకు అవసరమైన సేవలు తక్కువ సమయంలో పనులు పూర్తి గా అందుతున్నాయని ఆమె పేర్కొన్నారు. వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కార్యాలయ సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం బ్యాంకు రుణాల అవసరాల కోసం మార్టేజ్ రిజిస్ట్రేషన్లు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ల ద్వారా నెలకు సుమారు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుందని, అయితే ప్రస్తుతం రెవెన్యూ ఆదాయం తగ్గినట్లు ఆమె తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో భూముల కొనుగోలు లావాదేవీలు మందగించడం వల్ల రెవెన్యూ ఆదాయంపై ప్రభావం పడిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా రెవెన్యూ శాఖ పని చేస్తోందని తహసిల్దార్ అద్దంకి సునీత పేర్కొన్నారు.

తహసీల్దార్ అద్దంకి సునీత

తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నరసింహ, రవీందర్ ఎన్నిక

నారాయణపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా అధ్యక్ష-కార్యదర్శులుగా చంద్రకంటి నరసింహ, బొమ్మన్‌పాడ్ రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పేట జిల్లా కేంద్రంలోని శిశుమందిర్ పాఠశాలలో షేర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా శ్రీనివాస్ గౌడ్, ఎన్నికల పర్యవేక్షకులుగా వెంకట్ రెడ్డి, గుంపు బాలరాజ్ హాజరై ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా బాధ్యులు, అలాగే 13 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు మాట్లాడుతూ జాతీయ భావజాలం గల సంఘానికి జిల్లా బాధ్యులుగా ఎంపిక కావడం అదృష్టమని తెలిపారు. అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉంటామని, తపస్ సంఘ వికాసానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

నేడు కొలువుదీరనున్న 42 కొత్త గ్రామాల పాలకవర్గాలు

నవాబుపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : నేడు మండల పరిధిలోని 42 గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచులు వార్డు సభ్యుల పదవులకు ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్నాయి. గెలిచిన సర్పంచ్ వార్డు మెంబర్లను ప్రమాణ స్వీకారం రోజు నుంచే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. ఆరోజు నుంచే సాంకేతికంగా పాలకవర్గాలు అధికారం పొందుతాయని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం స్పష్టం చేస్తోంది. కౌంటింగ్ రోజు ఎన్నికల అధికారి ఇచ్చిన ధ్రువీకరణ కేవలం గెలుపును మాత్రమే సూచిస్తుంది తప్ప వెంటనే అధికారం రాదు. పంచాయతీల ఎన్నికలు మూడు విడతల్లో పూర్తయ్యాయి. కాగా నేడు ప్రమాణ స్వీకారోత్సవాలు ఉండటంతో ప్రతి గ్రామపంచాయతీలో సందడి నెలకొంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. పంచాయతీ కార్యాలయంలో పాలక మండలి ప్రమాణ స్వీకారం తర్వాత తొలి సమావేశం ఏర్పాటుపైనా ఎజెండా రిజిస్టర్‌లో పేర్కొనాలి. ప్రమాణ స్వీకారం రోజున ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రమాణ పత్రాన్ని గెలిచిన వారితో ప్రత్యేక అధికారి చేత చదివించి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం సమావేశ హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయించడం ద్వారా సాంకేతికంగా కొత్త పాలకవర్గాలకు అధికారం వస్తుంది. ఆ తర్వాత పాలకమండలి తొలి సమావేశంలో మినిట్స్ తీర్మానం రిజిస్టర్‌లో సంతకాలు చేస్తారు. ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు నుంచి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అందించేందుకు అధికారులు స్పెసిమెన్ (సంతకాలు) తీసుకొని ఎంపీడీవోకు, బ్యాంకుకు, ఎస్టీవోలకు అందించడంతో ఆర్థిక లావాదేవీలపై అజమాయిషీ పొందుతారు. ఇక గ్రామపంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు మొదలవుతాయో వేచి చూడాల్సిందే.

గ్రామ పంచాయతీ కార్యాలయం

ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందాం

సరస్వతి నగర్ కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనంలో నాయకుల పిలుపు

నారాయణ పేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి నగర్ కాలనీ వాసులంతా ఐక్యంగా ఉండి కాలనీలోని సమస్యలను పరిష్కరించుకుందామని కాలనీ అధ్యక్షులు లక్ష్మీకాంత్, మాజీ కౌన్సిలర్ సుతారి సత్య రఘుపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డు మార్గంలో ఉన్న నీఓ ఫంక్షన్ హాల్‌లో సరస్వతి నగర్ కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీకి చెందిన 200 మందికి పైగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతుల సమస్యలను కాలనీవాసులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఒక్కరూ చెత్తను బయట వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రాబోయే రోజుల్లో కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాలనీలో రోడ్డు అభివృద్ధి కోసం ఎంపీ డీకే అరుణ ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి నగర్ కాలనీ జిల్లా కమిటీ బాధ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాలనీ అధ్యక్షులు లక్ష్మీకాంత్

యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం

గద్వాల,డిసెంబర్ 21, ప్రభాతవార్త: సోమవారం నుండి ప్రజా సమస్యల పరిష్కారంకోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నేడు ఒకప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాత్కాలికంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపియడం జరిగిందని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

వానపోయి, దుమ్ము వచ్చే

లారీ, టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పుట్టపల్లి రైల్వేగేట్‌వరకు రోడ్డు వర్షాకాలం అంతా గోతులతో ఇబ్బందిపడిన వాహనదారులు, ఇప్పుడు దుమ్ము, దూళితో అవస్థలు పడుతున్నారు. ఈరోడ్డు నుండి లారీలు, టిప్పర్లు వెళ్లడంతో రోడ్డు అధ్వానంగా మారింది. వాహనదారులు వెళ్లేటప్పుడు పెద్ద ఎత్తున దుమ్ము ,ధూళి ఎగిసిపడుతుంది. అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్నఇండ్లకు దుమ్ము ధూళి చేరి రోగాలబారిన పడుతున్నారు. ఈ సందర్భంగా శనివారం పుట్టపల్లి గ్రామస్తులు వాహనదారులు లారీ, టిప్పర్‌లను అడ్డుకున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు, రైల్వే అధికారులు వెంటనే ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున టిప్పర్లు, లారీలను ఆపి రోడ్డుపై ధర్నాకు దిగుతామన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన సర్పంచ్, వార్డ్ మెంబర్లు

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

రాజాపూర్, డిసెంబరు 21 ప్రభాతవార్త : రాజాపూర్ మండల కేంద్రనికి చెందిన గజ్జి తిరుపతయ్య (35) అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న రాజాపూర్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఉప సర్పంచ్ రేష్మ నజీమ్ బేగ్, వార్డు మెంబెర్లు రాచమల్ల యాదగిరి, పల్లె నాగరాజు, బోడ శ్రీకృష్ణ, ఆదిత్య ,లింగం, సత్యనారాయణ, విక్రమ్ రెడ్డి బాబా, వనపర్తి రమణ, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, శివ, దాసరిగళ్లా హరి, నాగరాజు, తకనపల్లి రాజు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలకపాత్ర

కౌకుంట్ల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు

పుట్టపల్లి గ్రామ సర్పంచ్ కు సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ లదే కీలక పాత్ర అని కౌకుంట్ల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారు. ఆదివారం పుట్టపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పుట్టపల్లి గ్రామ సర్పంచ్ చెన్నకేశవులును శాలువాతో ఘనంగా సన్మానించారు కౌకుంట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, వార్డ్ మెంబర్ రవీ

జర్నలిస్టులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి. నరసింహ గౌడ్ డిమాండ్

మక్తల్ టౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త : నారాయణపేటకు చెందిన జర్నలిస్టులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు తమకు సకాలంలో బస్సులు నడపడం లేదని ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేస్తుంటే కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టులపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో న్యాయం కోసం పోరాటం చేసే ప్రతి ఒక్కరి పైన కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటైందని ఆయన అన్నారు. సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల పైన అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అక్రమ కేసులు పెట్టిన నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలి అని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరైన సమయంలో బస్సులు నడిపించాల్సిన డిపో మేనేజరు జర్నలిస్టులపై కేసులు పెట్టి తప్పించుకోవాలని చూడడం అన్యాయమైన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు విచారణ జరిపించి జర్నలిస్టులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి లేని పక్షంలో వారికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలను చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

దుప్పట్లు పంపిణి చేసిన ఏర్పుల నాగరాజు

నవాబుపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : నిరుపేద కూలీలు, 11వ వార్డు కాలనీవాసులకు మహబూబ్ నగర్ టౌన్ పాత పాలమూర్లో వృద్ధులకు, మహిళా నిరుపేదలకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం ఏర్పుల నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో వారికి మా వంతు ఉడతా భక్తి సహాయంగా ఈ చిరు సహాయం చేశామని, మనలో ఒకరు పెద్ద మనసు చేసుకొని ఆర్థికంగా లేనివారికి నిరుపేదల సహాయార్థం పేదరికం, ఆర్థిక ఇబ్బంది ఉన్నవారికి కొద్దిపాటి సహాయం చేసామని చెప్పుకొచ్చారు. నిరుపేదవారికి అందరం సహాయం చేయాలని మేము వారికి ఎప్పుడు అండగా ఉంటామని అయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు టీ.నాగయ్య, ఆర్మీ శాంతయ్య, పి.రాజు, సందీప్, ఆంజనేయులు, హరి, కొండయ్య, శ్రీనివాసులు, రాఘవేందర్, అధిక సంఖ్యలో వృద్ధులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏర్పుల నాగరాజు

భగవద్గీత ప్రవచన ముగింపు సమావేశం

గురుమటికల్ గాస మఠ పీఠాధిపతి శ్రీ గురు మృగ రాజేంద్ర స్వామి ఆహ్వానం

నారాయణపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లా లో డిసెంబర్ 25న నిర్వహించనున్న 90 రోజుల భగవద్గీత పారాయణం, ప్రవచన ముగింపు సమావేశానికి గురుమటికల్ గాస మఠ పీఠాధిపతి శ్రీ గురు మృగ రాజేంద్ర స్వామి మహాస్వామిని మరో విశిష్ట అతిథిగా ఆహ్వానించారు. ఈ మేరకు 90 రోజుల భగవద్గీత పారాయణం ముగింపు కార్యక్రమ నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు బాలాజీ గౌడ్, కన్వీనర్ చెన్నకేశవులు యాదవ్, సలహా కమిటీ సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, సభ్యులు వెంకటేష్ యాదవ్ తదితరులు గురుమటికల్ గాస మఠానికి వెళ్లి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని సమావేశానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ గురు మృగ రాజేంద్ర మహాస్వామి వారు మాట్లాడుతూ భగవద్గీత పారాయణ కార్యక్రమం భగవత్ కార్యమని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. అలాగే తాను స్వయంగా ముగింపు సమావేశానికి హాజరై అనుగ్రహ భాషణం చేస్తానని ఆశీర్వదించారు.

గురుమటికల్ గాస మఠ పీఠాధిపతి శ్రీ గురు మృగ రాజేంద్ర స్వామిని ఆహ్వానిస్తున్న దృశ్యం

నా పూర్తి సహకారం ఉంటుంది

- పాలమూరు రెడ్డి సేవా సమితి క్యాలెండర్

ఆవిష్కరణలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్, డిసెంబర్21,ప్రభాతవార్త : పాలమూరు రెడ్డి సేవ సమితి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వారిచే రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి బిడ్డల సంక్షేమానికి కృషి చేస్తున్న విధానం అభినందనీయమన్నారు. రెడ్డి సేవా సమితికి తన పూర్తి సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఉదయశ్రీ, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, సభ్యులు పరమేశ్వర రెడ్డి, బెక్కరి అనితారెడ్డి, సలహాదారులు వి.మనోహర్ రెడ్డి, మద్ది అనంత రెడ్డి, మరియు ఏ.పి.మిథున్ రెడ్డి, కిష్టారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి , రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏ.పి.జితేందర్ రెడ్డి

నేడే ప్రమాణ స్వీకారం...

దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ భవనాలు ముస్తాబైనాయి. నేడు నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించనున్నాయి. ఈ నేపథ్యంలో భవనాలకు రంగులు వేసి, శుద్ధిచేసి, నూతన ఫర్నిచర్‌తో సిద్ధం చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల పేర్లను భవనాల గోడలపై రాస్తున్నారు. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామాభివృద్ధి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ముందుగా ఈనెల 20న ప్రమాణస్వీకారం చేయించాలని నిర్ణయించగా, ముహూర్తం బాగాలేదని సర్పంచ్ ల విజ్ఞప్తుల మేరకు తేదీల్లో మార్పులు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. మూడు విడతల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డ్ సభ్యులంతా ఒకేరోజు అనగా 22వ తేదీ సోమవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించనున్నారు. నేటి నుంచి ఐదేళ్ల కాలపరిమితితో నూతన పాలకవర్గాలు కొనసాగనున్నాయి.

ముస్తాబైన గ్రామపంచాయతీ కార్యాలయం

స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

మద్దూర్, డిసెంబరు 21 ప్రభాతవార్త : తమతో కలిసి చదువుకున్న బాల్య స్నేహితురాలు జయమ్మ భర్త బోయిని దేవేందర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో పూర్వ విద్యార్థులు ఆమెకు అండగా నిలిచారు. ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి, ఇంటర్ పూర్వ విద్యార్థులు కలిసి రూ.36,251 నగదును సేకరించి మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్ల గ్రామంలో జయమ్మ నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను పరామర్శించి, భర్త మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు వెంకటేష్, రవి, యాదయ్య, భాగ్యమ్మ, గంగావతి, సంగీత, కవిత, నవనీత, ఏ.రవి, మహేష్ కుమార్, కమ్రుద్దీన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కొలువుదీరనున్న గ్రామ పాలకులు!

పంతాలను, ఖర్చులను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్న ఓటర్లు

గద్వాల డిసెంబర్ 21, ప్రభాత వార్త: నేడు కొత్త సర్పంచులు కొలువు దీరనున్నారు. ఓట్లు వేసిన ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించి వుంటారు, ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా, పంతాలకు, పట్టింపులకు పోకుండా, అయినా ఖర్చులను లెక్క చేయకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల హడావుడితో గ్రామాలలోని నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతూ ఓటర్లను ఆకర్షించడానికి విశ్వప్రయత్నాలు చేశారు. అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ప్రచార పర్వాన్నీ ముగించుకొని మూడు విడతలుగా ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,702 గ్రామ పంచాయతీలకు ప్రథమపౌరుడి నియామకాలు జరిగిపోయాయి. ఈ నెల 22న అధికారికంగా ప్రమాణ స్వీకారాలు చేసి గ్రామపాలకులుగా కొలువుదీరనున్నారు. పోటీలో ఎంత మంది అభ్యర్థులున్నప్పటికీ చివరికి గెలుపొందేది మాత్రం ఒక్కరే. కొలువుతీరాక కక్షగట్టే ధోరణితో, స్వార్థపూరిత ఆలోచనలతో, ఖర్చుపెట్టిన డబ్బును ఎలా రాబట్టుకోవాలోనని, తమకు మద్దతివ్వనివారిపై ఏవిధంగా కక్షపూరిత చర్యలు చేపట్టాలనో గాకుండా ఆదర్శవంతమైన పాలన అందించాలనీ, అవినీతికి పాల్పడకుండా దాదాపు ఐదు సంవత్సరాలపాటు గ్రామాభివృద్ధికి గ్రామంలోని పలువురితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలనీ, ప్రతి కార్యక్రమంలో గ్రామప్రజలను భాగస్వాములుగా చేస్తూ ఎలాంటి కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూస్తూ గ్రామ పాలన చేయాలని ప్రజలు కోరుతున్నారు. పథకాలపై అవగాహన పెంచుకోవాలికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకంపట్ల అవగాహన పెంచుకోవాలనీ, ఆ పథకాలను తమగ్రామంలోని పేదలకు, ఎవరు ఏ పథకానికి అర్హులో వారికి ఆ ఫలాలను అందించేందుకు కృషి చేయాలనీ, గ్రామ పాలకులు గ్రామాభివృద్ధి దిశగా దారులు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. చాలా గ్రామాలలో గెలుపొందిన అభ్యర్థులు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫలాలు వచ్చినా ముందుగా వారి పార్టీ కార్యకర్తలకు ఎలాంటి షరతులు పెట్టకుండా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇప్పించడం జరుగుతున్నదనీ, మరీ ముఖ్యంగా గ్రామాలలో ఉచిత పథకాల విషయంలో తమవర్గానికి మద్దతు ప్రకటిస్తూ వర్గపూరిత రాజకీయాలకు తెరలేపుతుంటారు ఇది మంచి పరిణామం కాదనీ, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే యావత్తు దేశం అభివృద్ధి చెందుతుందనీ, గ్రామాభివృద్ధి అనేది గ్రామ ప్రథమ పౌరుడిపై ఆధారపడి ఉంటుందనీ ఇది గమనించి కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామ అభివృద్ధి వైపు చూడాలని సూచిస్తున్నారు. పాలకుల ముందున్న ప్రజాసమస్యలుగత కొన్ని సంవత్సరాల నుంచి కొన్ని గ్రామాలలో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ట్యాంకర్లతో నీటిని అందించడం జరుగుతుందని, సర్పంచ్ లు సైతం ముందు జాగ్రత్తతో ప్రణాళికాయుతంగా వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలనీ, వితంతువులు, వృద్ధులు, అంగవైకల్యం కలిగినవారికి ప్రతి నెల పింఛను వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని, ఏమైనా సాంకేతిక సమస్యలతో పేర్లు తొలగించితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే దిశగా ముందుకు వెళ్ళాలని కోరుతున్నారు. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా? ప్రతి నిరుపేదకు ఉపాధిహామీ పథకంలో చోటు ఉన్నదా? రైతు బీమా, రైతుబంధు వస్తుందా? గృహాల కల్పనలో నిరుపేదలకు స్థానమున్నదా? పాఠశాలలు సక్రమంగా నడుస్తున్నాయా? ప్రభుత్వం చేపట్టే పోలియో చుక్కల నిర్వహణ, వాక్సిన్‌కు తోడ్పాటు అందిస్తున్నారా? ప్రతి ఒక్కరి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా? వీటన్నింటినీ చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచుల పై ఉన్నదని ఈ బాధ్యులను మరవకుండా ప్రజలకు సేవలు అందించినపుడే గ్రామ ప్రథమ పౌరుని సేవ గుణం గుర్తిస్తారనీ, ప్రజాస్వామ్య విలువలను కాపాడి వాళ్ళు అవుతారని కొత్తగా గెలిచిన సర్పంచులు గుర్తించాలి.

మహాత్మాగాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్య

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణ పేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : నారాయణపేటలో జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు వంద రోజుల గ్యారంటీ ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్య అని పేట జిల్లాకాంగ్రెస్ పార్టీనాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ టీపీసీసీ, డీసీసీతో పాటు మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం చరిత్రను మార్చే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ పేరును పథకాల నుంచి తొలగించడం గాంధీజీ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలపై నేరుగా దాడి చేయడమేనన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గాంధీ పేరు తుడిచిపెట్టడంతో పాటు నెహ్రూ-గాంధీ కుటుంబాన్ని అవమానించే రాజకీయాలు చేస్తున్నదని ఆరోపించారు. గాంధీ సిద్ధాంతాలు లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ తరహా నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గాంధీ ఆశయాలు, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎప్పటికీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజ్, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎండి. గౌస్, మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, లిఖి రఘు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి, మాజీ కౌన్సిలర్లు అలెనూర్ వినోద్ తదితరులు ఉన్నారు.

నేడు నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం

చిన్న చింతకుంట, డిసెంబరు 21 ప్రభాతవార్త : రెండవ విడత సాధారణ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 14న జరిగిన ఎన్నికల్లో గెలిచిన నూతన సర్పంచులు ,వార్డు సభ్యులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియమించినట్లు ఆయన తెలిపారు. వారి సమక్షంలో నూతన సర్పంచులు వాటి సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు ఆయన తెలిపారు. చిన్నచింతకుంటకు ఎల్లన్న (తహసిల్దార్), బండర్ పల్లికు మురళీకృష్ణ (ఎంఈఓ) లాల్‌కోట కు రాజు (పంచాయతి కార్యదర్శి) పల్లమర్రికు అన్వేష (పంచాయతీ కార్యదర్శి) పర్దిపూర్ కు కురుమన్న (పంచాయతీ కార్యదర్శి) గోపియా నాయక్ తండకు మోసిన్ (ఇన్చార్జి ఎంపిఓ) నెల్లికొండికు సుమ్మ (పంచాయతీ కార్యదర్శి) వడ్డేమాన్ కుఅరుణ్ జ్యోతి (పంచాయతీ కార్యదర్శి) దమగ్నాపూర్ కు రాజేష్ కన్నా (ఏవో) చిన్న వడ్డెమాన్ కు చెన్నకేశవులు (పంచాయతీ కార్యదర్శి) ఎదుల్లాపూర్ కు జ్యోతి (పంచాయితి కార్యదర్శి) మద్దూరు కు పాండురంగయ్య (పంచాయతీ కార్యదర్శి) ఉంద్యాల కు మహేష్ (పంచాయతీ కార్యదర్శి) అల్లిపూర్ కు సత్యవతి (పంచాయతీ కార్యదర్శి) అమ్మాపూర్ కు విష్ణు (పంచాయతీ కార్యదర్శి) కురుమూర్తికి మురళి (ఆర్డబ్ల్యూఎస్ ఏఈ)గూడూరు కు సంతోష్ (పంచాయతీ కార్యదర్శి) సీతారాంపేట్ కు రాజేష్ (ఆర్‌అండ్‌బి ఏఈ) అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం 10: 30 నిమిషాలకు ఆయా గ్రామపంచాయతీలో నూతన సర్పంచులు, వార్డు సభ్యుల చే ప్రమాణస్వీకారం చేయించనున్నట్లు ఆయన తెలిపారు.

రాజీ మార్గం ద్వారా 5,509 కేసుల పరిష్కారం

లోక్ అదాలత్‌లో ప్రభుత్వానికి రూ.26.90 లక్షల ఆదాయం

మాట్లాడుతున్న. పేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బోయ శ్రీనివాసులు

నారాయణపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా నాలుగు బెంచులను ఏర్పాటుచేసి రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించారు. ఈలోక్ అదాలత్‌కు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్‌అండ్ సెషన్స్ జడ్జికం చైర్మన్,పేట జిల్లాన్యాయ సేవాధికార సంస్థ బోయ శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయనతో పాటు లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, జూనియర్ సివిల్ జడ్జి శ్రీ సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. అవినాష్ పాల్గొన్నారు. లోక్ అదాలత్‌లో జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 5,509 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. జిల్లాలోని 14 పోలీస్ స్టేషన్లు, అలాగే కోస్గి, పేటలోని రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న కేసులను న్యాయవాదుల సహకారంతో సఫలంగా పరిష్కరించారు. ఈ కేసుల పరిష్కారంతో ప్రభుత్వానికి మొత్తం రూ.26,90,889/ ఆదాయం సమకూరిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె. కురుమన్న గౌడ్, కె. సత్యనారాయణ గౌడ్, వినోద్ కుమార్, సురేంద్ర చారి, కక్షిదారులు, కోర్టు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రదాత పాలెం సుబ్బయ్య

శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

సన్నాహక సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బిజినేపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యా ప్రదాత పాలెం సుబ్బయ్య అని పాలెం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మోహన్ బాబు అన్నారు. పాలెం టీఎస్ఎం హైస్కూల్ ఆవరణలో ఆదివారం తోట పల్లి సుబ్రమణ్యం శర్మ (సుబ్బయ్య) శత జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, కేరళ, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో ఉన్నతస్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు, సుబ్బయ్య సోదరుడు పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వర శర్మ, సుబ్బయ్య కుటుంబ సభ్యులు హాజరవ్వనున్నట్లు తెలిపారు. వారందరికీ అవసరమైన వసతి ఏర్పాట్లు చేయడంతో పాటు శతజయంతి ఉత్సవాలు విజయవంతం గా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలిపారు. సుబ్బయ్య శత జయంతి ఉత్సవాలకు పూర్వ విద్యార్థులు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి బోనాసి రామకృష్ణ గ్రామ సర్పంచ్ ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, వంగ రామన్ గౌడ్, గాడి సురేందర్, వస్సరి శివుడు, అనుపటి లక్ష్మికాంత్, దామోదర్, గందం వెంకటేష్, సుబ్రమణ్యం, తిరుమల్ రెడ్డి, ఖదీర్, అంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిండు గర్భిణీ ప్రాణాలు కాపాడిన యువశక్తి ఫౌండేషన్

సమయానికి రక్త దానం చేసి మానవత్వం చాటిన పెయింటర్ రాము

రక్తదానం చేస్తున్న పెయింటర్ రాము

పెద్దేర్,డిసెంబరు21 ప్రభాతవార్త: పెద్దేరు మండలానికి చెందిన జ్యోతి డెలివరీ కోసం శనివారం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. పరీక్షల అనంతరం ఆమెకు తీవ్ర రక్తహీనత ఉన్నట్లు గుర్తించిన వైద్యులు అత్యవసరంగా ఓపాజిటివ్ రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం అందుబాటులో లేకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ సంప్రదించారు. సమాచారం అందుకున్న యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నవీన్ గోబ్బుర్ వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యుడు పెయింటర్ రాముకు తెలియజేశారు. వెంటనే మానవత్వంతో ముందుకొచ్చిన కంచిరావుపల్లి గ్రామవాసి పెయింటర్ రాము సాటి మహిళ ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని రక్తం దానం చేయడంతో గర్భిణీ ప్రాణాపాయం నుండి బయటపడింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానం అని పేర్కొన్నారు. యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నవీన్ గోబ్బుర్,రక్తదాత కంచిరావుపల్లి పెయింటర్ రాము, ఫౌండేషన్ సభ్యులు అగ్రహారం శివ, సుగురు రాము, మహేష్,శీను తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వద్దు..

- యువ జాగృతి ఫౌండేషన్ ఫౌండర్ మధుసూదన్ రెడ్డి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మధుసూదన్‌రెడ్డి

బాలానగర్, డిసెంబర్ 21,ప్రభాతవార్త : పరీక్షలంటే భయపడొద్దని ఎంత ప్రాక్టీస్ చేస్తే అంత ఈజీగా అవుతుందని యువ జాగృతి ఫౌండేషన్ ఫౌండర్ మధుసూదన్ రెడ్డి సూచించారు. మండలంలోని తెలంగాణ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల (బాలికలు)లో మహబూబ్‌నగర్ జిల్లా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉంటుంది అనే ఆలోచతో యువ జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలానగర్ జనరల్ గురుకుల పాఠశాల 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.10వతరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు,పబ్లిక్ పరీక్షలను ఎదురుకోవడంఎలా,పరీక్షలు అంటేభయం ఎలాపోగొట్టు కోవాలనే అంశాలను క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమాలో యువ జాగృతి ఫౌండేషన్ ఫౌండర్ మధుసూదన్ రెడ్డి, సభ్యులు పరమేష్, బాలకృష్ణ, నరేష్, ప్రిన్సిపాల్ సౌమ్య, ఉపాధ్యాయ బృదం పాల్గొన్నారు.

నేడు సర్పంచులు ప్రమాణస్వీకారం

మల్దకల్ డిసెంబర్ 21,ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని 25 గ్రామపంచాయతీలలో సర్పంచ్లతో పాటు గ్రామ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్లకు వార్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయిస్తారు.గ్రామపంచాయతీ కార్యాలయాలు రంగురంగులతో ముస్తాబు చేశారు. సోమవారం నుండి సర్పంచులు పదవీకాలం ప్రారంభమవుతుంది.

పల్లె గడ్డ తండా పంచాయతీ కార్యాలయానికి రంగుల కళ

విద్యుత్ దీపాలతో అలంకరించిన పంచాయతీ కార్యాలయం

**మ

యువత స్వయం ఉపాధి వైపు దృష్టి పెట్టాలి..

- ఆరోగ్యానికి జిమ్ దోహదపడుతుంది..
- యువత ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారు..
- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: యువత స్వయం ఉపాధి వైపు దృష్టి పెట్టాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్ఎస్ క్లాసిక్ యూని సెక్స్ జిమ్"ను ఆయన ప్రారంభించి యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధి పొందడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలని సూచించారు. యువత ఆరోగ్యానికి ఇలాంటి జిమ్‌లు దోహదపడతాయన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పెద్ద నగరాలకు ధీటుగా జిమ్ ఏర్పాటు చేయడం పట్ల ఎస్ఎస్ క్లాసిక్ యూని సెక్స్ జిమ్ యజమాని సీనియర్ జిమ్ ట్రైనర్ షేఖ్ సాజిద్‌ను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అభినందించారు. నాగర్ కర్నూల్ పట్టణం అన్ని రంగాలలో ముందు ఉండే విధంగా తాము కృషి చేస్తున్నామని ప్రైవేట్ రంగంలో కూడా ఇలాంటి వ్యాపారాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు అన్ని వసతులు ఒకే చోట లభించడం ద్వారా వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. జిమ్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేనేపల్లి రమణారావు , పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్ మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, మహమ్మద్ నిజాం,తీగల సునెంద్ర, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు మహమ్మద్ హసన్, మహమ్మద్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నేడు కొలువుదీరనున్న గ్రామాల ప్రథమపౌరులు

- కళకళలాడనున్న గ్రామపంచాయతీలు
- భూత్పూర్ మండలంలో పదవీ బాధ్యతలు చేపట్టనున్న..

19మంది సర్పంచులు,ఉపసర్పంచులు..174మంది వార్డు సభ్యులు

భూత్పూర్,డిసెంబర్ 21,ప్రభాతవార్త : సోమవారం నుంచి గ్రామపంచాయతీలన్నీ సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులతో కళకళలాడ నున్నాయి.భూత్పూర్ మండలంలో మూడోవిడతగా ఈ నెల 17న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన 19మంది సర్పంచులు,ఉప సర్పంచులతో పాటు 174మంది వార్డు సభ్యులు ఆయా గ్రామ పంచాయతీలలో సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

బాగా చదివి ప్రయోజకులు కావాలి

లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర

మహబూబ్‌నగర్, డిసెంబర్21,ప్రభాతవార్త : విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని, విద్యతోనే భవిష్యత్తు మారుతుందని లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర అన్నారు. మహబూబ్‌నగర్‌లోని మెట్టుగడ్డ వద్ద బాలసదనంలో రెడ్ క్రాస్ సౌజన్యంతో లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర అనాథ బాలికలకు దుప్పట్లు, బకెట్‌లు అందించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇందిర మాట్లాడుతూ పిల్లలందరు బాగా చదువుకొని తమ కాళ్ళమీద తాము నిలబడవలెనని సూచించారు. వారికి ఏ అవసరం ఏర్పడిన నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే బలహీనంగా ఉన్న పిల్లలకు మెడికల్ చెకప్, డెంటల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని బాలసదనం సూపరింటెండెంట్ అస్మత్ ఫాతిమాకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ సమన్వయంతో నిర్వహించారు.

శ్రీశైల మల్లన్న సన్నిధిల్లో శాంతికుమార్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 21,ప్రభాతవార్త : శ్రీశైలం క్షేత్రంలో మల్లికార్జున స్వామిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. శాంతికుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన దాదాపు 60 మంది భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరికీ ఆరోగ్యం,శాంతి,సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం శాంతికుమార్ మాట్లాడుతూ, ధార్మిక విలువలు మరియు జాతీయ భావాన్ని పెంపొందించడంలో ఇలాంటి పుణ్యక్షేత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.అనంతరం వారు శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివాజీ స్ఫూర్తి కేంద్రం యువతలో దేశభక్తి, ధైర్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను నాటే ఒక మహత్తర ప్రేరణా స్థలమని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం, ఆయన త్యాగాలు, పరాక్రమం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందడంతో పాటు శివాజీ మహారాజ్ ఆదర్శాలను అవలంబించాల్సిన అవసరాన్ని చర్చించారు.

మల్లన్న సన్నిధిలో శాంతికుమార్

ప్రమాణ స్వీకారాలకు సిద్ధమవుతున్న నూతన సర్పంచులు

వీపనగండ్ల.డిసెంబర్ 21, ప్రభాతవార్త: మండలంలోని 14 గ్రామపంచాయతీలకు ఈనెల 17వ తేదీన జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచులు సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ ప్రమాణ స్వీకారాలు ఆయా గ్రామ పంచాయతీల దగ్గర గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. అయితే 14 గ్రామపంచాయతీలలో ఇప్పటికే ఉపసర్పంచ్ పదవుల కు ఉప సర్పంచ్లను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వీపనగండ్ల మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ గా మధుగని బాల పేరు తూముకుంట పలుస రామన్ గౌడ్ ఉప సర్పంచ్ గా నల్ల పోతుల రాంబాబు బొల్లారం గొంది సుదర్శన్ రెడ్డి ఉప సర్పంచ్ గా వేముల శ్రీనివాస్ గౌడ్ నాగర్ల బండ తాండ గోపాల్ నాయక్ ఉప సర్పంచ్ గా ఈ చిట్టి వల్లభాపురం తండా రాతలావత్ శివమ్మ ఉప సర్పంచ్ గా నానావత్ శ్రీనివాసులు కల్వరాల్ల బండారి రాముడు ఉప సర్పంచ్ గా తడకల రంగమ్మ రంగవరం మీనిగా శివ కుమార్ ఉప సర్పంచ్ గా బండారి కురుమూర్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఎన్నిక కావడం జరిగింది కొర్లకుంట పానుగంటి శ్రీదేవి ఉప సర్పంచ్ గా గడ్డం శివుడు సంగినేనిపల్లి పల్ల జయంతి వేణుమాధవరెడ్డి ఉప సర్పంచ్ గా ఉడుత శిరీష వల్లభాపురం నల్లబోతుల స్వరాజ్యలక్షి ్మ ఉప సర్పంచ్ ఎస్ ఆంజనేయులు పుల్గర్ జర్ల బత్తుల బాలరాజు ఉప సర్పంచ్ గా చేన్నమ్మ గోవర్ధనగిరి ముంత జ్యోతి బిచ్చన్న ఉప సర్పంచ్ గా బొడ్డుపల్లి ఈశ్వరమ్మ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలవడం జరిగింది గోపాల్దిన్నె మల్ రెడ్డి కవిత బాల్ రెడ్డి ఉప సర్పంచ్ గా పి వెంకట స్వామి సిపిఎం అభ్యర్థిగా గెలవడం జరిగింది సంపత్రావుపల్లి ఓరే వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థి గెలవడం జరిగింది ఉప సర్పంచ్ గా మోజర్ల నాగమణి గెలవడం జరిగింది.

అంబరాన్నంటిన పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

పెబ్బేరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : పెబ్బేరు జడ్పీహెచ్ఎస్‌లో 1977-78 పదో తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు అంబరాన్నంటాయి. 47 ఏళ్ల తరువాత తమ క్లాసులోని పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక సాయిరాం పంక్షన్ హాల్లో కలుసుకున్నారు.తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు గురు భక్తితో శాలువా,పూల మాలలతో ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. తమ బాల్యాన్ని నెమరేసుకున్నారు. చిన్నతనం వారు చేసి క్లాసు రూములో చేసిన అల్లరి,పంతులు, టీచరమ్మలతో తిన్న బెత్తం దెబ్బలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. 47 ఏళ్లుగా ఎవరికివారే ఉన్న అందరిని ఒకతాటి పైకి చేర్చేదుకు కొంతం నరేందర్ రెడ్డి,రామేశ్వర్ రెడ్డి కృషి చేశారు.క్లాసులో ఉన్న 40 మంది విద్యార్థులను ఒక చోట చేర్చి స్వర్ణోత్సవాలను విజయవంతం చేశారు.పట్టణానికి చెందిన ప్రముఖులైన కృష్ణకుమార్ రెడ్డి, జంబులాచారి, షబ్బీర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో గురువులు రామి రెడ్డి, హనుమంత్ రెడ్డి, రాఘవా చారి, విమల టీచర్, విద్యార్థులు అఫ్సర్, శ్రీనివాసులు శెట్టి, బాలయ్య, కుతుబుద్దీన్, సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య, హేమ సుందర్ రెడ్డి, సర్వేశ్వర్ గౌడ్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రఘువర్ధన్, హైమావతి, సరళ, సత్యా రెడ్డిచెన్నమ్మ, కృష్ణా రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమావేశంలో పూర్వ విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రులలో వసతులు కరువు

డాక్టర్లు..సిబ్బందిని నియమించాలి...

బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసిన కల్వకుంట్ల కవిత....

ఇటిక్యాల డిసెంబర్ 21, ప్రభాతవార్త : అల్లంపూర్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన 100 పడకల ఆసుపత్రిలో వసతులు కరువని డాక్టర్లు సిబ్బందిని నియమించి పేద ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని కి సూచించారు. ఆదివారం జోగులాంబ జిల్లాలోని వివిధ మండలాల కార్యక్రమ పర్యటనలో భాగంగా జాగృతి జనం బాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా హైదరాబాద్ నుండి బయలుదేరి మొదట మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రానికి చేరుకోగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకుడు గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ప్రజలు రైతులు కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రేన్ సహాయంతో గజమాలతో స్వాగతం పలికారు. అన్న అనంతరం బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అల్లంపూర్ చౌరస్తా లో ఉన్న 100 పడకల ఆసుపత్రిని కవిత పరిశీలించారు. అందులో ఆసుపత్రిలో చేరిన పలువురి రోగులను పరామర్శించి పలకరించారు. రోగులు ఆసుపత్రికి వచ్చిన వివరాలను అడిగి తెలుసుకుని వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం నాసిరకంగా చేపట్టారని 15 జిల్లాల్లో ఇలాంటి పరిస్థితి ఉందని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని ఇక్కడి ఆసుపత్రిలో చేసిన టెస్టుల కు సంబంధించి జిల్లా కేంద్రంలోని గద్వాల కువెళ్లి రావడానికి రెండు రోజులు టైం పడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో ఉన్న ఈ ఆసుపత్రిని ఇంతవరకు ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. హడావిడిగా ఆసుపత్రిని ప్రారంభించిన ఇప్పటివరకు పూర్తిస్థాయిలో డాక్టర్లు సిబ్బందిని కేటాయించలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు సిబ్బందిని కేటాయించి అలాగే ఆసుపత్రిలో వైద్య పరికరాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం, - అనుమతి లేని ర్యాలీలు, వేడుకలు నిషేధం : ఎస్‌పి జానకి

మహబూబ్‌నగర్‌బ్యూరో,డిసెంబర్ 21,ప్రభాతవార్త :డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మహబూబ్‌నగర్‌జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణే ప్రధానలక్ష్యంగా జిల్లాపోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు.జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం –చిచట్టపరమైన చర్యలు నూతన సంవత్సరవేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం,బైక్‌ర్యాలీలు నిర్వహించడం,అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటుచేయడం,డీజేలు మరియు భారీసౌండ్ బాక్సులతో శబ్దకాలుష్యం సృష్టించడంవంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడినవని ఎస్పీ స్పష్టం చేశారు.ఈనిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ పరమైన కఠినచర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.కుటుంబంతో కలిసి ఇంట్లోనే వేడుకలు – యువత, తల్లిదండ్రులకు సూచనలుజిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరఫున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

సీడ్ పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత

అయిజ డిసెంబర్ 21, ప్రభాతవార్త: దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో సాగు చేస్తున్న సీడి పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత పే ర్కొన్నారు.ఆదివారం జిల్లాపర్యటనలో భాగంగా పట్టణ సమీపంలోని సాయిరాం కాటన్ జిన్నింగ్ మిల్లులో పర్యటించారు.అనంతరం అక్కడ ఉన్న సిడి అక్కడ ఉన్న పత్తి రైతులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత 30 సంవత్సరాల నుండి నడిగడ్డలో రైతులు సీడ్ పత్తి సాగు చేస్తూ మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు విత్తనోత్పత్తి లో తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. అయితే ఈ సంవత్సరం రైతులను కంపెనీలు ఇబ్బంది పెడుతున్నారన్న సమాచారం తమకు వచ్చిందని గత సంవత్సరం ప్యాకెట్ పై 550 రూపాయలు చెల్లించిన కంపెనీలు ఈ సంవత్సరం 410 రూపాయలు చెల్లిస్తాం అనడం ఎంతవరకు సమంజసమని కంపెనీల అగ్రిమెంట్ ప్రకారం రైతులకు ఎప్పటికప్పుడు వారు పండించిన విత్తనానికి అమౌంట్ పెండింగ్ పెట్టకుండా చెల్లించాలని సూచించారు. సీడ్ పత్తి రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి వెంట నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రంజిత్ కుమార్, ఆర్గనైజర్ తిమ్మారెడ్డి, బుచ్చిబాబు, తదితర జాగృతి నాయకులతోపాటు మరియు సీడ్ పత్తి రైతులు పాల్గొన్నారు.

పత్తి శాంపిల్ ప్యాకెట్లను పరిశీలిస్తున్న కల్వకుంట్ల కవిత

మహా పడిపూజ ఘనంగా నిర్వహణ

గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

మద్దూరు,డిసెంబరు 21, ప్రభాతవార్త: మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం ఆధ్యా త్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా 18వ పాదం విజయ వంతంగా పూర్తి చేసుకున్న వెంకట్రాములు గౌడ్ గురుస్వామికి ప్రత్యేక గౌర వంతో కలశాలతో క్షీరాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణలతో స్వామివారికి పూజలు జరిపారు. పూజ అనంతరం గోపాలకృ ష్ణ గురుస్వామి మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖ సంతోషాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ మహా పడిపూజ ద్వారా సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక శాంతి పెంపొందాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, ప్రజలు భజన నామస్మరణలతో పూజా కార్యక్రమం మరింత శోభాయమానంగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప" నామధ్వానాలతో మద్దూరు ప్రాంతం మార్మోగింది.

క్షీరాభిషేకం, జలాభిషేకం నిర్వహిస్తున్న స్వాములు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-40 సంవత్సరాల ఆత్మీయ కలయిక

వెల్దండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త:వెల్దండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో 1984-85 వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో ఆదివారం 10వ తరగతి పూర్తి చేసుకొని 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల కలయికకు వేధికైంది. గురువులను పూలతో స్వాగతం పలికి స్వాగతించారు. సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆనాటి మధుర జ్ఞాపకాలు చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ గురువులతో కలిసి గ్రూప్ ఫోటో దిగి ఆనాటి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల చేత మెమోంట్స్‌ను అందుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సమ్మేళన కార్యక్రమ నిర్వహణకై గత ఆరు నెలలుగా ఆయా పూర్వ విద్యార్థుల చిరునామాలు తెలుసుకొని చరవాణి ద్వారా సమాచారం అందజేసి సుమారు 60 మంది పూర్వ విద్యార్థుల కలయికకు బచ్చు రామకృష్ణ, ఉప్పు అంజనేయులు, కిషోర్ రెడ్డి, అంతయ్య, వెంకటయ్య లు కృషి చేసినందుకు వారిని తోటి మిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుమారస్వామి, వెంకటయ్య, గౌస్ భాష, హబీబ్, జంగాచారి, హైమావతి, రాజేశ్వరి, తోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు నిరుపేద విద్యార్థులకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సహకారాలు అందించాలని నిర్ణయించారు.

పూర్వ విద్యార్థులు

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

- యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు: ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: క్రీడలు మానసికి ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలు ఆనందంతోపాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జెడ్పి మైదానంలో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డితో పాటు మహేంద్ర నాథ్ కుమారుడు మాట్లాడుతూ నేడు యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని, నేడు ఎంతోమంది యువత క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి ఎదిగారని కొనియాడారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుందని ఆశాభావం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ రమణ రావు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్, ,సీనియర్ క్రికెటర్లు, మాజీ కౌన్సిలర్లు, క్రీడాభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గచ్చుబావిని బాగు చేసుకుందాం

- శ్రమదానం చేపట్టిన డా.బీఆర్ఆర్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు

జడ్చర్ల, డిసెంబర్ 21,ప్రభాతవార్త:గచ్చుబావి పరిరక్షణలో జడ్చర్ల డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్ల లోని కెప్టెన్ డా. రాజేశ్వరి, కళాశాల వృక్షశాస్త్ర సహాయచార్యుడు డా బి. సదాశివయ్య ఆధ్వర్యంలో 30 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు కావేరమ్మపేట లో గచ్చు బావిని రక్షించుకుందాం రండి అనే నినాదంతో ఆదివారం గచ్చు బావిని శుభ్రపరిచారు. గత 23రోజులుగా జరుగుతున్న గచ్చు బావిని రక్షించుకుందాం అనే కార్యక్రమంలో తమ వంతు పాత్రగా అక్కడ ఉన్న ముళ్ళ పొదలను తొలగించడం, రాళ్ళు, మట్టిని ఎత్తిపోయడం, చెత్తా చెదారంను పారబోయడం లాంటి అనేక పనులను చేసి బావిని శుభ్రపరిచారు. అనంతరం అదే బావిలో ఈతకొట్టి ఉస్తాహంగా గడిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య అభినందించారు. భారతదేశ వారసత్వ సంపదను కాపాడటం లో బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. భవిష్యత్‌లో ఇంకా అనేక కార్యక్రమాలు చేసి సమాజానికి చేరువగా విద్యార్థులను తీసుకెళ్తామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోడ జైపాల్, బుక్క మహేష్, పాలవాది రామమోహన్, వెంకటేష్, రాజు, సంతోష్, పాలవాది శ్రీనివాస్ బాబు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

ఘనంగా మహబూబ్ సుభాని దర్గా గంధోత్సవం

నర్వ,డిసెంబరు 21 ప్రభాతవార్త : నర్వ మండల పరిధి లోని రాయికోడ్ గ్రామంలో మత సామరస్యాలకు ప్రతీకగా నిలిచిన మహబూబ్ సుభాని దర్గా గంధోత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా కొనసాగింది. గ్రామంలోని పీర్ల మసీదులో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనల అనంతరం గ్రామ పురవీధుల గుండా గంధోత్సవం నిర్వహించారు. భాజా భజంత్రీల మధ్య యువకుల కోలాటాలతో బాణసంచా కాల్చుతూ భక్తి శ్రద్ధలతో గంధోత్సవాన్ని ఊరేగింపుగా రాత్రి మహబూబ్ సుభాని దర్గా కు చేరుకున్నారు. దర్గా వద్ద ముస్లిం మత పెద్దలు, యువకులు గంధోత్సవం చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గంధోత్సవంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు అయిందన్నారు. ఆర్డీఎస్ మొత్తం కెపాసిటీ 16 టీఎంసీలు వాడుకోవటం, ఆయకట్టు స్థిరీకరణ కోసం తుమ్మిళ్ల లిఫ్ట్ ఏర్పాటు చేశారని కానీ ఇక్కడ మొత్తం 3 మోటార్లు ఉంటే ఒక్కటే వాడుకుంటున్నారని మిగతా వాటిని వాడుకోవాలంటే కాల్వ విస్తరణ చేయాల్సి ఉందని అందుకోసం భూ సేకరణ చేయడంతో పాటు. రైతులు ఒక్క ఏడాది పంట మానుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. రైతులు పంట వేయకుండా ఉండటానికి ఒప్పుకోకపోవడం తో కాల్వల విస్తరణ ముందుకు సాగలేదని దీనికి ప్రత్యామ్నాయంగా ఒక టీఎంసీతో మల్లమ్మకుంట రిజర్వాయర్ ప్రపోజ్ చేశారని ఇక్కడ కూడా చిన్న రైతులే ఉండటంతో భూసేకరణకు వాళ్లు అంగీకారానికి రావడం లేదన్నారు.నిజానికి ఈ ప్రాజెక్ట్ కు పూర్తి చేసి మొత్తం నీళ్లను మనం వ